## క్లుప్తంగా

### నేడు పంచాయతీ కార్మికుల ధర్నా

**మంచాల:** పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 20న మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ మండల కన్వీనర్ కృష్ణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. పంచాయతీ పాలకవర్గం వేతనాలకు చెక్కులిచ్చినా ఎస్టీఓలు ఫ్రీజింగ్ పేరుతో ఇబ్బందులు సృష్టించడం సరికాదన్నారు. వెంటనే వేతనాలు చెల్లించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం రాష్ట్ర మహా సభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, జగన్, యాదయ్య, జంగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

### 'కమలం' గూటికి 'కారు' నేతలు



నర్సింహారెడ్డిని బీజేపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**అబ్దుల్లాపూర్‌మెట్:** మండల పరిధిలోని చిన్న రావిరాల మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు సురకంటి నర్సింహారెడ్డితో పాటు అతని అనుచరులు ఆదివారం కమలం గూటికి చేరారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొత్త అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో చేరికల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఈటల కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌పై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయారన్నారు. రాష్ట్ర భవిష్యత్ బీజేపీతోనే సాధ్యమని పలువురు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ భూషణ్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, కొండల్, శంకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శివకుమార్, దేవేందర్, ప్రవీణ్ తదితరులున్నారు.

### ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా

**కడ్తాల్:** ఆధ్యాత్మికతతో భక్తి భావం పెంపొందుతోందని, దీంతో సమాజంలో శాంతి నెలకొంటుందని సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ గుప్తా అన్నారు. మండల పరిధిలోని ఎక్వాయిపల్లిలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జోగు వీరయ్య ఆధ్వర్యంలో శివస్వాములు నిర్వహించిన మహాపడిపూజలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాలధారణ స్వాములు శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరి వెళ్లారు. అంతకుముందు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ, ఉప సర్పంచ్ ముత్యాలు, ఎంపీటీసీ సభ్యురాలు నిర్మలమ్మ పాల్గొన్నారు.

### 26న కుమ్మరుల ఆత్మీయ సమ్మేళనం

**ఇబ్రహీంపట్నం:** ఈనెల 26న యాచారం మండల కేంద్రంలో కుమ్మరుల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం, కవయిత్రి మొల్లా విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం ఆ సంఘం నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేశ్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. నియోజకవర్గంలోని కులస్తులంతా పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజవయంతం చేయాలని కోరారు.

### రూ.4.20కోట్లతో వంతెన నిర్మాణం

**అబ్దుల్లాపూర్‌మెట్:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో ప్రమాదకరంగా మారిన పెద్దఅంబర్‌పేట–కొహెడ గ్రామాల మధ్యనున్న వాగులపై వంతెన నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. వర్షాకాలంలో వరద నీటి కారణంగా ఈ రోడ్డుపై ప్రయాణానికి ఇబ్బందులు తప్పడం లేదని బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు చెరుకూరి రేణుకాజగన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సిద్దంకి కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా, స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే ఈ వాగులపై వంతెనల నిర్మాణానికి రూ.4.20కోట్లు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఈ మేరకు ఆదివారం పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వంతెనల నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకున్న మంచిరెడ్డికి స్థానికులు జగన్, రాము, సుధాకర్, గిరీశ్, శివకుమార్, లక్ష్మన్, ధన్‌రాజ్, నాగరాజు, ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఆమనగల్లు:** శెట్టిపల్లి గ్రామానికి చెందిన వినోదకు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.16 వేలు, మాడ్గుల మండలం పల్లెతండాకు చెందిన కృష్ణకు రూ.లక్ష మంజూరయ్యాయి. ఈ మేరకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తన నివాసంలో ఆదివారం ఈ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ నారాయణ, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, యువజన విభాగం అధ్యక్షుడు సత్యం పాల్గొన్నారు.

# కల్యాణం కమనీయం

**వైభవంగా శివపార్వతుల కల్యాణం**
- తరలివచ్చిన భక్తజనం
- పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు

**మాడ్గుల:** మండల పరిధిలోని పెద్దమాడ్గుల స్వయంభు శివాలయం, ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వర వీరాంజనేయ స్వామి ఆలయం, అవురుపల్లి సీతారామాంజనేయ స్వామి ఆలయం, నాగిళ్ల శివాలయాల్లో శనివారం అర్ధరాత్రి శివపార్వతుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు.

**వైభవంగా బ్రహ్మోత్సవాలు**

**కడ్తాల్:** మైసిగండి గ్రామంలోని శివాలయంలో కాశీవిశ్వనాథుడి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. శనివారం అర్ధరాత్రి శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున రథోత్సవం నిర్వహించారు.

**మల్లప్పగుట్టలో..**

**తలకొండపల్లి:** మల్లప్పగుట్ట దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కడవ బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం మల్లప్ప గుట్టలో వెలిసిన మల్లికార్జున స్వామికి మధ్యాహ్నం కడవ కార్యక్రమం అనంతరం బోనాలు సమర్పించారు. కడవ ఎత్తుకున్న స్వాములు భవిష్యవాణి వినిపించారు.

**నెమలిగుట్ట శివాలయంలో..**

మండల పరిధిలోని వెంకటాపూర్ గేట్ సమీపంలో వెలిసిన నెమలిగుట్ట శివాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. దాతల సహకారంతో చందర్‌నాయక్ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయంలో..**

**ఆమనగల్లు:** రాంనుంతల గ్రామ పరిధిలోని అయ్యసాగరం త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం అర్ధరాత్రి శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. సీతారాంనగర్ తండా పరిధిలోని పులుగోనిపల్లి తండా అభయాంజనేయస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

**యాచారంలో**

**యాచారం:** నందివనపర్తి గ్రామంలోని నందీశ్వరాలయం, శివాలయాల్లో ఆదివారం శివపార్వతుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

**అన్నదాన కార్యక్రమాలు**

**ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం పరిధిలోని పలు ఆలయాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలోని సంగమేశ్వర ఆలయం వద్ద పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.



కడ్తాల్: మైసిగండిలో రథోత్సవం



సంగమేశ్వర ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో మల్‌రెడ్డి రంగారెడ్డి



తలకొండపల్లి: బోనాల ఊరేగింపు



మాడ్గుల: శివపార్వతుల కల్యాణం



ఆమనగల్లు: పులుగోనిపల్లితండాలో పూజలకు హాజరైన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్: మైసిగండిలో..



యాచారం: నందీశ్వరాలయంలో ఎంపీపీ పూజలు




తలకొండపల్లి: భారతి సిమెంట్ ఆధ్వర్యంలో అన్నదానం



మాడ్గుల: ఆర్కపల్లిలో అన్నదాన కార్యక్రమం

# హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

**కడ్తాల్:** హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం ముద్విన్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు తిరుగుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజలకు వివరిస్తూ ఎండగట్టారు. ఇరు ప్రభుత్వాలు నిరంకుశ పాలన సాగిస్తున్నాయని ఆరోపించారు. నిత్యావసర ధరలు పెంచుతూ.. ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు ధరణితో పేరుతో రైతులను దగా చేసిందని, విద్యుత్, బస్సు చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రుణ మాఫీ, రూ.5లక్షల వరకు ఆరోగ్యశ్రీ, రూ.500కే వంటగ్యాస్ పథకాలను అమలు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీక్యానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాట నర్సింహ, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ రాములుగౌడ్, ముద్విన్ గ్రామ అధ్యక్షుడు మధు, మాజీ సర్పంచ్ యాదయ్య, హీరాసింగ్, రామకృష్ణ, పెద్దయ్య, వెంకటేశ్, ప్రవీన్, నర్సింహ, నరేశ్, సురేశ్, స్వామి, దశరత్,శ్రీకాంత్, స్వామి తదితరులు ఉన్నారు.



హాథ్ సే హాథ్ జోడో యాత్రలో శ్రీనివాస్‌గౌడ్, నాయకులు

# పట్నం చేరిన పాదయాత్ర

మంగళహారతులతో మహిళల స్వాగతం

**ఇబ్రహీంపట్నం:** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి చేపట్టిన ప్రగతి నివేదన పాదయాత్ర ఆదివారం ఇబ్రహీంపట్నం చేరింది. ఈ సందర్భగా మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. యువకులు టపాసులు కాల్చుతూ.. పూలదండలు వేస్తూ అట్టహాసంగా పట్టణంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన పార్టీ జెండా ఆవిష్కరించి మున్సిపాలిటీలో గడపగడపకు తిరుగుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల్ వెంకట్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాములు, కౌన్సిలర్లు భానుబాబు, జగన్, సుజాత, సుధాకర్, మమత, పద్మయాదవ్, ప్రసన్నలక్ష్మి, రమేశ్, జగదీశ్, శ్వేత, బాలరాజు, కోఆప్షన్ మెంబర్ మొహిజ్‌పాషా, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రాజు, అంజిరెడ్డి, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం చేరుకున్న ప్రశాంత్‌కుమార్ రెడ్డి

# లాభాల బాటలో సహకార సంఘం

డీసీసీబీ వైస్ చైర్మన్ నత్తయ్య

**తుర్కయంజాల్:** పాలకవర్గం, రైతులు, సిబ్బంది సహకారంతో తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘాన్ని మూడేళ్లలో లాభాల బాటలో నడిచేలా తీర్చిదిద్దామని సంఘం వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ప్రభుత్వ పాఠశాలలకు స్మార్ట్ టీవీలు అందజేశామన్నారు. రైతులకు 600 స్ప్రేయర్స్, 10 పవర్ వీడర్స్, 802 టార్పాలిన్‌లు, చాప్ కట్టర్ పంపిణీ చేశామన్నారు. వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశామని గుర్తు చేశారు. కొహెడలో చేపట్టిన గోదాం నిర్మాణం పూర్తయిందన్నారు. కోల్డ్ స్టోరేజీ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు. రూ.50వేల లోపు రుణాలున్న 72 మంది రైతులకు మాఫీ చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు కొండ్రు స్వప్న, సంజీవరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కటింగ్‌లో పాల్గొన్న పాలకవర్గం

# వైఎస్సార్ టీపీతోనే సంక్షేమ పాలన

పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అర్జున్‌రెడ్డి



శ్రీనివాస్‌గౌడ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అర్జున్‌రెడ్డి

**కడ్తాల్:** వైఎస్సార్ టీపీతోనే వైఎస్సార్ సంక్షేమ పాలన అందుతుందని పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన బాలగౌని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన వంద మంది యువకులకు, మహిళలు వైఎస్సార్‌టీపీలో చేరారు. వారికి అర్జున్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదలకు అవసరమైన సంక్షేమ పథకాలు చేపట్టి వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అలాంటి సంక్షేమ పాలన తిరిగి తెలంగాణలో రావాలంటే షర్మిల నేతృత్వంలోని వైఎస్సార్ టీపీకి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను గాలికొదిలేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రమేశ్‌నాయక్, రిషిగౌడ్, కృష్ణ, మహేందర్ తదితరులున్నారు.

# పాలనాదక్షుడు శివాజీ

- ఘనంగా ఛత్రపతి జయంతి ఉత్సవాలు
- పలుచోట్ల బైక్ ర్యాలీలు

**ఇబ్రహీంపట్నం:** ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను ఆదివారం ఇబ్రహీంపట్నంలో హిందూవాహిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి విగ్రహానికి పూలమాల నివాళి అర్పించారు. అనంతరం కాషాయ జెండాలతో శోభాయాత్రను నిర్వహించారు.

**సీపీఐ కాలనీలో..**

**హయత్‌నగర్:** ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని సందర్భంగా ఆదివారం పెద్దఅంబర్‌పేట్ మన్సిపాలిటీలోని సీపీఐ కాలనీలో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రాచారి మాట్లాడుతూ... ఆయన పాలనలో బహుజనులు సంతోషంగా ఉండేవారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్, నాయకులు వేణుగోపాలచారి, నర్సింహ, శేఖర్, అరుణ తదితరలు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో..**

**తుర్కయంజాల్:** ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వనపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బోసుపల్లి ప్రతాప్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రమేశ్, నియోజకవర్గ కన్వీనర్ ఎన్ను యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సాహస వీరుడు శివాజీ**

**ఆమనగల్లు:** ఛత్రపతి శివాజీ గొప్ప సాహసవీరుడని, దేశం కోసం, ధర్మం కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలని ఆమనగల్లు జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ, కడ్తాల జెడ్పీటీసీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శివాజీ విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు కుమార్, బీఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, నాయకులు బాలస్వామి, రఘు, రాములు, వెంకటేశ్, కిరణ్, యాదయ్య, ఆనంద్, భీమయ్య, జంగయ్య, విక్రం, అల్లాజీ, గిరి, దేవేందర్, శేఖర్, గణేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: శివాజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు

**ఆదర్శప్రాయుడు**

**కడ్తాల్:** ప్రజల ఆకాంక్షమేరకు పాలన సాగించిన ఛత్రపతి శివాజీ ప్రతీ ఒక్కరికి ఆదర్శప్రాయుడని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు క్యామ శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఛత్రపత్రి శివాజీ జయంతి వేడుకలను ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేశ్‌అయ్యగార్,చ వెంకటేశ్‌గుప్తా, మహేశ్, భగీరథ్, ప్రేమ్‌కుమార్, శంతన్, రమేశ్, మాన్యనాయక్, మధు, అశోక్‌రెడ్డి, పవన్, తరుణ్, ఏబీవీపీ నాయకులు శ్రీకాంత్, మురళి, వినోద్, సురేశ్, రాకేశ్, యశ్వంత్, రాజు, నివాస్ పాల్గొన్నారు.



ఆమనగల్లు: శివాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీలు అనురాధ, దశరథ్‌నాయక్



హయత్‌నగర్: శివాజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు



తుర్కయంజాల్: శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు